

27న మోడల్ స్కూల్ ప్రవేశాలకు పరీక్ష

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఆదర్శ పాఠశాలలో 6, 7, 8, 9, 10 తరగతులలో అడ్మిషన్లు పొందేందుకు 2025-26 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశ పరీక్ష ఈనెల 27న నిర్వహించనున్నట్లు డీఈవో అశోక్ తెలిపారు. ప్రవేశ పరీక్ష రాసే అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను తెలంగాణ ఎంఎస్.సిజి జి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల21 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. జిల్లాలో 12 కేంద్రాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే 9391266444నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు



వేల్పూర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

భూ భారతితో నిర్ణీత గడువులోపు
భూ సమస్యల పరిష్కారం

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు
- పహల్గాం మృతులకు నివాళులు

వేల్పూర్/భీమ్‌గల్, ఏప్రిల్ 24: నిర్ణీత గడువులోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ 2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. పట్టణ కేంద్రంలోని మీడియా ఫంక్షన్‌హాల్‌లో, వేల్పూర్ గురడిరెడ్డి సంఘ భవనంలో రెవెన్యూ ఆధ్వర్యంలో భూ భారతి చట్టంపై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా జమ్మూకశ్మీర్ పహలాంలో ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి ఈ సదస్సులో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ కొత్తచట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ధరణి దరఖాస్తులను భూ భారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయసహాయం అందిస్తారని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాపాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమిపటం (మ్యాప్) పొందుపరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధాన్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ఓఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీవోలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్లు సంతోష్, మహ్మద్ షబ్బీర్, ఏవోలు శృతి, లావణ్య, ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



- జిల్లాలో ఎక్కడికక్కడ పేరుకుపోతున్న ధాన్యం రాశులు
- కొనుగోలు కేంద్రాల్లో వాహనాల కోసం ఎదురు చూస్తున్న రైతులు
- సమస్యను పరిష్కరించి ధాన్యాన్ని తరలించాలని రోడ్డెక్కుతున్న రైతులు
- అదనపు వాహనాలు సమకూర్చి తరలించేందుకు అధికారుల ఏర్పాట్లు
- మిల్లుల్లో అన్‌లోడింగ్‌కు హమాలీలు లేక ఏర్పడుతున్న ఇబ్బందులు

ధాన్యం తరలింపునకు వాహనాల కొరత!

నిజామాబాద్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేస్తున్నా వాహనాలు లేక తరలింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ధాన్యం తరలింపునకు అధిక వాహనాలు సిద్ధం చేసినా.. అన్‌లోడింగ్ సమయంలో ఏర్పడుతున్న ఆలస్యం వల్ల పలు ప్రాంతాల్లో ధాన్యం రాశులు పేరుకుపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం అమ్మకాలు జరిగినా.. తరలింపు కోసం రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. ప్రతిరోజూ 20వేల మెట్రిక్ టన్నుల నుంచి 23వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నా.. కొన్ని ప్రాంతాల్లో హమాలీల కొరత, వాహనాల కొరత వల్ల రైతులు రోడ్డెక్కుతున్నారు. ధర్నాలు చేస్తూ ధాన్యం తరలింపునకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో వేలాది సంఖ్యలో లారీలు, ఇతర వాహనాలు ఉన్న కొన్ని ఇతర పనులకు ఉపయోగించడం వల్ల సరిపోవడం లేదు.

23 రోజులుగా భారీగా కొనుగోళ్లు

జిల్లాలో గడిచిన 23 రోజులుగా ధాన్యాన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో ఈ సీజన్‌లో మొత్తం 700 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 542 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 4లక్షల 47వేల 921 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. దీనిలో సన్నరకం ధాన్యం 4లక్షల 23వేల 212 మెట్రిక్ టన్నులు ఉండగా దొడ్డురకం 24,709 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. జిల్లాలో సన్నరకంతో పాటు దొడ్డురకం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు



కోటగిరిలో ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు (ఫైల్)

చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 47,438 మంది రైతుల నుంచి 981 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించారు. ప్రతిరోజు 20వేల మెట్రిక్ టన్నుల నుంచి 23వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సేకరించిన ధాన్యానికి 422 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశారు.

ధాన్యం తరలింపులో ఇబ్బందులు

జిల్లాలో ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నా తరలింపులో మాత్రం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని కేంద్రాల్లో లారీల కొరత ఉండగా మరికొన్ని కేంద్రాల్లో హమాలీల కొరత ఏర్పడుతుంది. ఈ సీజన్‌లో ధాన్యం తరలించేందుకు అధికారులు 870 వాహనాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాలకు వచ్చే వాహనాలను ఇతర ప్రాంతాలకు తరలిం చడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతు న్నారు. ధాన్యాన్ని అమ్మినా తరలించేందుకు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. మరికొన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన హమాలీలు లేక పోవడం వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయి. వాహనాల్లో బస్తాలు నింపే వారు లేకపోవడం వల్ల ఆలస్యం అవుతుంది. కొన్నిచోట్ల కొనుగోలు ఆలస్యం కూడా అవుతుండటంతో రైతులు గడిచిన కొన్ని రోజులుగా పలు గ్రామాల పరిధిలో ఆందోళనలు చేసున్నారు. కోటగిరి, పోతంగల్‌తో పాటు ఇతర మండలాల పరిధిలో ధాన్యం తరలింపు, కొనుగోలు, హమాలీల సమస్యలపై రోడ్డెక్కుతున్నారు. మొదట ధాన్యం కొనుగోలు చేసే సమయంలో వాహనాలకు ఇబ్బందులు లేకుండా తర్వాత కొనుగోలు పెరిగిన తర్వాత సమస్యలు ఎదురవుతున్నాయి. మిల్లులకు వెళ్లిన వాహనాలు అన్‌లోడ్ కాకపోవడం వల్ల రోజుల తరబడి ఉండటంతో సమస్యలు ఎదురవుతున్నాయి. అన్‌లోడింగ్‌కు రెండు నుంచి మూడు రోజుల పాటు సమయం తీసుకోవడం వల్ల లారీలు దొరకక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మిల్లుల్లో కూడా హమాలీల కొరత ఎక్కువగా ఉండటం వల్ల సమస్యలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ గోదాములో మిల్లుల కన్న అన్‌లోడింగ్‌కు ఎక్కువ డబ్బులు ఇస్తుండటంతో కొంత మంది హమాలీలు ఆ గోదాముల పనులకు వెళ్లడం వల్ల అన్‌లోడింగ్ ఆలస్యమవుతుంది. అధికారులు మరిన్ని వాహనాకు ప్రయత్నాలు చేస్తున్న దొరకడం లేదు. కొన్ని వాహనాలు మట్టి, మొరం తరలిస్తుండగా మరికొన్ని వాహనాలు నల్లమట్టిని తరలిస్తున్నాయి. ఇంకొన్ని వాహనాలు ఇసుక తరలింపునకు వినియోగిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో లారీల యజమానులతో మాట్లాడి ఎక్కువ వాహనాలు వచ్చే విధంగా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా దొరకకపోవడం వల్ల ధాన్యం అమ్మిన రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అకాల వర్షాలు పడుతుండటం రోజురోజుకు ఎండలు పెరగడం వల్ల సమస్యలను ఎదుర్కొంటున్నారు. అమ్మిన రోజే ధాన్యం తరలిస్తే ఇబ్బందులు ఉండవని రోజుల తరబడి ఎండలో ఉండటం వల్ల మిల్లుకు వెళ్లిన తర్వాత తూకంలో తేడా వస్తుందని కొంత మంది రైతులు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేపట్టడంతో పాటు అదే రీతిలో తరలింపుకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరుతున్నారు. అధికంగా లారీలను ఉపయోగించి తరలింపు చేయాలని ప్రజాప్రతినిధులతో పాటు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లాలో యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేస్తున్నామని పౌరసరఫరాల సంస్థ డీఎం శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ప్రతిరోజు కొనుగోలు పెంచడం వల్ల కొన్నిచోట్ల వాహనాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వాటిని పరిష్కరించుకుంటూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.



మున్సిపల్ కార్పొరేషన్‌పై నిఘా వర్గాల దృష్టి!

- గతంలో పని చేసిన అధికారుల తీరుపై ఆరా
- కొన్ని పనుల అనుమతుల విషయంలో వసూళ్లపై వివరాల సేకరణ
- గోదాముల నిర్మాణం, ఆస్తిపన్ను మదింపుపై ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు

నిజామాబాద్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేసి అడ్డగోలుగా వసూలు చేసిన కొంతమంది అధికారులపై నిఘా వర్గాల అధికారులు దృష్టి పెట్టారు. పదవీ విరమణ పొందిన అధి కారులతో పాటు బదిలీపై వెళ్లిన అధికారులు ఇక్కడ పనిచేసిన సమయంలో వారు ఏంచేశారోనని ఆరా తీస్తున్నారు. వారి హయాంలో ఇచ్చిన అనుమతులతో పాటు వచ్చిన ఆరో పణలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. కార్పొరేషన్‌లో కీలకంగా వ్యవహరించి పదవీ విరమణ పొందిన ఒక అధికారిపై కొన్ని సంస్థలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులతో పాటు అధికారులకు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ వివరాలను ఆరా తీస్తున్నారు. గడిచిన సంవత్సరం కాలంలో కొన్ని అనుమతుల విషయంలో అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడ్డట్లు ఆరోపణలు రావడంతో ఈ నిఘా వర్గాలు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి ఆరా తీస్తున్నారు. ఇప్పటికే కొంత మందికి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి కూడా అందించినట్లు సమాచారం.

ఇష్టారాజ్యంగా కార్పొరేషన్ అధికారులు

నగర కార్పొరేషన్ పరిధిలో కొన్ని విభాగాల్లో కీలకంగా పనులు చేసిన అధికారులు గడిచిన కొన్నే ళ్లలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కొన్ని పనులకు అనుమతులు ఇవ్వడంతో పా టు పెద్ద మొత్తంలో వసూ ళ్లకు పాల్పడ్డారు. నగరం పరిధిలో రైస్‌మిల్లుల నిర్మా ణం, గోదాముల నిర్మాణంకు సంబంధించిన విషయంలో ఈ అధికారులు కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోదాములకు అనుమతులు ఇచ్చిన వీరు కొన్నింటి నిర్మాణాలకు అవకాశం ఇవ్వలేదు. మరికొన్నింటికి తప్పనిసరి పరిస్థితుల్లో నిర్మించే వారు ఎక్కువ మొత్తంలో సమర్పించుకుంటే తప్ప.. అవకాశం ఇవ్వలేదు. ఈ విషయాలే కాకుండా ఆస్తిపన్నుకు సంబంధించిన విషయాల్లో ఒక సంవత్సరం తక్కువ చూపించి అదే పేరుపై మరో సంవత్సరం తనిఖీలు చేసి ఎక్కువగా వసూలు చేశారు. ఇళ్ల నిర్మాణం అనుమతుల్లో కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అన్ని సక్రమంగా పత్రాలు అందించిన వారికి కూడా ఏదోఒక కారణం చెప్పి నిర్మాణానికి అడ్డంకులు కల్పించారు. వారికి నజరానాలు సమర్పిస్తేనే అనుమతులు ఇచ్చారు. ఆ అధికారుల్లో ఒకరిద్దరు పదవీ విరమణ పొందగా మరికొందరిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. ఈ అధికారులు ఉన్న సమయంలో జరిగిన వ్యవహారంపై మూడు నెలల క్రితం కొంత మంది వ్యాపారులు, ఇతరులు ప్రజా ప్రతినిధులతో పాటు ఉన్న తాధికారులకు ఫిర్యాదులు చేశారు. వీరిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన కొన్ని గోదాముల నిర్మాణం విషయంలో స్పందించలేదని వాటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వలేదని ఈ ఫిర్యాదులను చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రధాన ఏజెన్సీలు ఈ వివరాలను సేకరిస్తున్నాయి. కార్పొరేషన్‌కు సంబంధించిన కొంత మంది అధికారుల డబ్బుల వసూలు విషయంపై ఏసీబీ కూడా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. కీలకమైన సమాచారాన్ని కూడా కార్పొరేషన్ నుంచి తీసుకున్నట్లు సమాచారం. ప్రజాప్రతినిధులు ఈ వ్యవహారంపై దృష్టి సారించడంతో త్వరలోనే కొంత మందిపైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వివరాలను ఏజెన్సీలు తీసుకుంటుండటంతో గతంలో పనిచేసిన వారు కొంత మంది తమకు దగ్గరగా ఉన్న ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తూ తమను కాపాడాలని కోరుతున్నట్లు తెలుస్తుంది. కీలకమైన ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి పెట్టడంతో వారు కూడా సహకరించే పరిస్థితి లేదని తెలుస్తోంది. మరి కొంతమంది అధికారులు రాష్ట్రస్థాయిలో ప్రయత్నాలను చేస్తున్నారు. ప్రధాన ఏజెన్సీలు ఇచ్చే నివేదిక ఆధారంగా ఏ చర్యలు తీసుకుంటారో త్వరలో తేలే అవకాశం ఉంది.



బార్ల ఏర్పాటుకు ఆసక్తి కరువు

- నూతన బార్ల ఏర్పాటుకు ఆసక్తిచూపని దరఖాస్తుదారులు
- నిజామాబాద్‌లో బార్లకు 12 దరఖాస్తులు
- ఆర్మూర్‌లో బార్‌కు ఒకే ఒక్క దరఖాస్తు
- బార్ల దరఖాస్తుకు గడువు మిగిలింది ఒక్కరోజే

సుభాష్‌నగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బార్ల ఏర్పాటుకు ఎక్సైజ్‌శాఖ దరఖా స్తులను ఆహ్వానించింది. అయితే నూతనంగా బార్ల ఏర్పాటుకు ఔత్సాహికులు అనుకున్నంతగా ముందుకు రావడం లేదు. జిల్లాలోని ఆర్మూర్‌లో 1 బార్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 3బార్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. ఏప్రిల్ 3న దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఎక్సైజ్‌శాఖ ప్రకటనలు జారీ చేసింది. ఇప్పటి వరకు 20రోజులు గడుస్తున్నా నగరపరిధిలోని బార్లకు కేవలం 12 దరఖాస్తులే నమోదయ్యాయి. ఆర్మూర్ పట్టణానికి కేటాయించిన ఒక్క బార్‌కు ఒకే ఒక్క దరఖాస్తు నమోదు అయింది. శనివారం బ్యాంకులకు సెలవు కావడంతో శుక్రవారం రోజు డీడీ తీసుకున్న చలాన్ల ద్వారానే దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. దీంతో శుక్రవారమే చివరి అవకాశం కానుంది. ఇటీవల జిల్లా కేంద్రంలోని పలుబార్లు పలు కారణాలతో మూతపడడంతో బార్లపై ఆసక్తి చూపడం లేదు. ఎక్సైజ్‌శాఖ అధికారులు బార్ల ఏర్పాటుకు పలు వెసులుబాట్లను కల్పించారు. నగరంతోపాటు నగరం చుట్టూ 5కిలోమీటర్ల పరిధిలో ఎక్కడైనా బార్లను ఏర్పాటు చేసుకునే వెసులుబాటును కల్పించారు. గతంలో బార్లు విచ్చలవిడిగా నడిచేవి. ప్రస్తుతం బార్లు అనుకున్నంత స్థాయిలో నడవకపోవడంతో దరఖాస్తు దారులు ఆసక్తి చూపలేకపోతున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఒక్క దరఖాస్తే నమోదు కాగా ఆర్మూర్ పరిధిలో ఇప్పటికీ ఒకే ఒక్క దరఖాస్తు నమోదు అయ్యింది. మిగిలింది ఒక్కరోజే ఉండడంతో దరఖాస్తులు వస్తాయా లేదా అనే అనుమానంగా ఉంది. దరఖాస్తులు నమోదయ్యేలా చూడాలని ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. దీంతో ఎలాగైనా దరఖాస్తులు వచ్చేలా చూసేందుకు అధికారులు తమ ప్రయత్నాలను చేస్తున్నారు. గతంలో బార్లు వైన్స్‌లను నడిపిన అనుభవం ఉన్న వ్యాపారులకు ఫోన్‌ల ద్వారా సంప్రదించి బార్ల ఏర్పాటుకు తమవంతు సహకారం అందిస్తామని తెలుపుతూ దరఖాస్తులు వచ్చేలా తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్మూర్‌లో ఆర్డర్‌మెస్‌ల హవా ఉండడంతో బార్‌కు దరఖాస్తు చేసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఆర్డర్ మెస్‌లలోనే సిట్టింగ్ సదుపాయం కల్పిస్తుండడంతో మందుబాబులు ఆర్డర్ మెస్‌ల వైపే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. ఆర్డర్ మెస్‌లతో పాటు వైన్స్‌ల పక్కన పర్మిట్‌రూమ్‌లు ఉండడం, వాటిలో అన్ని తినుబండారాల సదుపాయం ఉండడంతో పర్మిట్‌రూమ్‌లకే మందుబాబులు మక్కువ చూపుతున్నారు. దీనికితోడు బార్‌లలో తినుబండారాలకు, మందుకు ఎక్కువ రూపాయలు చెల్లించాల్సి ఉండడంతో బార్‌లు నడవడం కష్టమని భావించి ద ర ఖా స్తు దా రు లె వ రు ముందుకు రావడం లేదు. రెండు రోజులే గడువు ఉండడంతో అధికారులు బార్ల దరఖాస్తులు ఎక్కువ వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో బార్లకు 20కిపైగా దరఖాస్తులు రాగా ప్రస్తుతం వాటి సంఖ్య కేవలం 12కు చేరుకుంది. చివరి రోజులో పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

ఈనెల 26వతేదీలోగా దరఖాస్తుచేసుకోవాలి..

నగరపాలక సంస్థ పరిధిలో మూడు నూతన బార్ల కోసం ఈనెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు లక్ష రూపాయల డీడీతోపాటు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. శనివారం బ్యాంకుకు సెలవు కావడంతో శుక్రవారం డీడీ తీసుకున్నవారికి శనివారం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని 5కిలోమీటర్ల లోపు మోపాల్, మాణిక్‌భండార్, నాగారంలో బార్లను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మూడు బార్లకు ప్రత్యేక నెంబర్ ఇవ్వనందున వచ్చిన అభ్యర్థుల టోకెన్లను మూడు బార్ల కోసం తీయడం జరుగుతుందన్నారు. ఈనెల 29న జిల్లా పాలనాధికారి చేత ఎక్సైజ్ కార్యాలయంలో డ్రా తీయనున్నట్లు తెలిపారు. మిగతా వివరాల కోసం 8712658973 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.



ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ



ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక అధికారి

బోథ్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్రత్యేక అధికారి వాజిద్ అలీ పాల్గొనగా తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీవో రమేష్, ఎంపీఈవో అఖిల్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 25 మంది పలు రకాల ఫిర్యాదులు చేశారు. పెద్దమొత్తంలో వంట గ్యాస్ సబ్సిడీ రావడం లేదని మరికొంతమంది విద్యుత్ బిల్లులు జీరో రావడం లేదంటూ ఫిర్యాదు చేశారు. ఆక్రమణలు పెరిగిపోయాయని ఫలితంగా వర్షాకాలం ఇబ్బందులు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని వివరించారు.

'మాకు ఉపాధి కల్పించండి'



దన్నూర్ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న కూలీలు

బోథ్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జొన్నలు తూకం వేసేందుకు అవకాశం ఇవ్వాలని గురువారం ధనుర్ బస్టాండ్ వద్ద కూలీలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. తాము ఉపాధి లేక ఇబ్బందులకు గురవుతున్నామని అయితే మార్కెటింగ్ అధికారులు బీహార్ నుంచి వచ్చిన వలస కూలీలతో పనులు చేస్తున్నారన్నారు. తమకు కూడా పని కల్పించాలని కోరారు.

'కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరుకావాలి'

నార్నూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : కొమురం భీరం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కొకిరాల విశ్వప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున ఆసిఫాబాద్‌లోని ప్రేమల గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశం ఉందని కాంగ్రెస్ పార్టీ నార్నూర్ మండల అధ్యక్షులు దేవురావు లోకండే తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గ్రంథాలయం చైర్మన్ ప్రొఫెసర్ రియాజ్, నర్సయ్య హాజరవుతున్నారు. సకాలంలో మండలానికి చెందిన పార్టీ కార్యకర్తలు పార్టీ యూత్ కాంగ్రెస్ సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, ఎన్ఎస్‌యూ, అభిమానులు మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అగ్నిప్రమాదం

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సబ్‌స్టేషన్ కెపాసిటర్ బ్యాంక్ వేడి అయి పగిలి మంటలు విరజిమ్మాయి. ఆ నిప్పు రవ్వలు కింద ఉన్న చెత్తకు అంటుకొని విస్తరించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఫైర్‌ఇంజిన్ సాయంతో ఆర్పి వేశారు. అగ్ని ప్రమాదం నేపథ్యం లో ముందు జాగ్రత్తగా విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు.

జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన నాయకులు

తలమడుగు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషాను గురువారం తలమడుగు మండలం కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సన్మానించారు. మాజీ జడ్పీటీసీ గోకగణేష్‌రెడ్డి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా ప్రజల అప్యాయత అభిమానం మర్చిపోలేనిదన్నారు. ఇటీవల జిల్లా అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా నార్నూర్ బ్లాక్ అస్పరేషనల్ ప్రోగ్రాం 2024కు గాను కలెక్టర్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఢిల్లీలో ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గోక గణేష్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి మరిన్ని అవార్డులు ఇలాగే అందుకోవాలని అన్నారు. మండల ప్రజల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.



ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌ను సన్మానిస్తున్న అధికారులు

ఆదిలాబాద్ కలెక్టర్‌ను సత్కరించిన జిల్లా ఉన్నతాధికారులు

ఆదిలాబాద్ రూరల్: ప్రధానమంత్రి ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ పురస్కారానికి ఎంపికై ప్రధాని మోడీ చేతుల మీదుగా అవార్డును స్వీకరించిన కలెక్టర్ రాజర్షిషాకు వివిధ శాఖలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు సత్కరించారు. గురువారం ఆదిలాబాద్‌లో కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి ప్రధాని చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తున్న చిత్రాన్ని జ్ఞాపికగా అందజేశారు. అందరి కృషితోనే జిల్లాకు అవార్డు లభించిందన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఉన్నారు.

అనుమతులు లేకుండానే గ్రానైట్ వ్యాపారం

బోథ్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో అనుమతి లేకుండా గ్రానైట్ వ్యాపారం నిర్వహిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ప్రతి ఏడాది లక్షల రూపాయల్లో జరిగే ఈ వ్యాపారం ఎలాంటి అనుమతులు లేకుండానే కొనసాగిస్తున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. అయితే ప్రధాన రోడ్ల సమీపంలో నిర్వహిస్తున్న ఈ వ్యాపార వ్యవహారాన్ని అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.



బోథ్ మండల కేంద్రంలో గ్రానైట్ దుకాణం

● ఎలాంటి అనుమతులు లేవు

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గ్రానైట్ వ్యాపారానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని గ్రామపంచాయతీ ఈవో అంజయ్య తెలిపారు. అయితే మండల కేంద్రమైన సమీపంలో నిర్వహిస్తున్న ఈ షాపు యజమాని ఇంతవరకు తమ ద్వారా ఎలాంటి అనుమతులు తీసు కోలేదని తెలిపారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఎలాంటి వ్యాపారానైనా సీజ్ చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదాయానికి లక్షల రూపాయలు గండి కొట్టి నిర్వహించి ఇలాంటి వ్యాపారులపై అధికారులు దృష్టి సారిస్తే ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు గ్రామపం చాయతీకి పన్ను రూపంలో ఆదా యం వచ్చే అవకాశం ఉంది.

ఉగ్రదాడికి పాల్పడడం సిగ్గుమాలిన చర్య



మృతులకు నివాళులర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కాశ్మీర్‌లో గల పహల్గాంలో ఉగ్రదాడులకు పాల్పడటం సిగ్గుమాలిన చర్య అని బీఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండించారు.

తలమడుగు : మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అమాయక ప్రాణాలు తీసుకున్న ఉగ్రవాదులను హతమార్చాలని వారు కోరారు. ఇందులో అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు దేవన్న, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ఎండల దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే అంగన్‌వాడీ సెంటర్లకు సెలవులు ఇవ్వాలని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు మే నెలంతా సెలవులపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరుతూ గురువారం ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. కనీసవేతనం, ఉద్యోగ భద్రతతోపాటు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలున్నారు.

గిరిజనులపై అక్రమ కేసులు వద్దు

● జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్



మాట్లాడుతున్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్

నార్నూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : వడ్డీ వ్యాపారం చేస్తున్నట్లుగా బుధ వారం మండల కేంద్రానికి చెందిన గిరిజన నాయకుడు పాక్స్ ఇన్‌చార్జి చైర్మన్ సురేష్ ఆడె ఇంటికి పోలీసులు వెళ్లి సోదాలు చేయడం చాలా బాధాకరమైన అంశమని ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ అన్నారు. గురువారం సేవాలాల్ భవనంలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, లంబాడా హక్కుల పోరాట సమితి, అల్ ఇండియా బంజారా సేవాసంఘం, ఇతర నాయకులు దాదాపు వంద మందికి పైగా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఇప్పుడు రాజకీయంగా ఎదుగుతున్న వ్యక్తిపై ఇలాంటి తప్పుడు కేసు చేయడం ఏంటని ప్రశ్నించారు..? అధికార కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేసి భయభ్రాంతులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాదవ్ రెడ్డి నాయక్, యశ్వంత్ రావు చవాన్, భీంపూర్ మాజీసర్పంచ్ రాజునాయక్, సయిద్ కాషిం, చంద్ర శేకర్ లోకండే, బీజేపీ మండల అధ్యక్షులు బిక్కురాథోడ్, షేక్ మజిత్, విజయసింగ్ ఆడె, చవాన్ ప్రకాష్, అశోక్ రాథోడ్, మోహన్ పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారులపై కేసుల నమోదు

ఇచ్చోడ, ఏప్రిల్, 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో వడ్డీవ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇళ్లు, దుకాణాలు, ఆఫీసులపై బుధవారం పోలీసులు దాడిచేసి సోదాలు నిర్వహించారు. వారి ఇళ్ల, దకాణాల నుంచి పలు డాక్యుమెంట్లు, ఆస్తి పత్రాలు, బాండ్లు, ప్రామిసరి నోట్లు తదితర దస్తావేజులను పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ఇచ్చోడ పోలీస్‌స్టేషన్ పరిధిలో 10 కేసులు నమోదయ్యాయి. ఇచ్చోడకు చెందిన పాన్‌పట్టే సుభాష్, భాస్కర్‌వార్ అమూల్, తొరె సంజయ్, ఉదాన్స్ మోహన్, కదం సుదర్శన్, బల్గం నరేందర్, పాన్‌పట్టే సుధాకర్, విజయ్ కుమార్, ఆమ్టె జ్ఞానేశ్వర్, వన్నెల కృష్ణలపై కేసులు నమోదయ్యాయి.

ఆరుగురిపై ..

బోథ్ : మండలంలో రోజువారి ఫైనాన్స్ విధానం ద్వారా కొంత మంది వ్యక్తుల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలతో వ్యాపారాలు చేస్తున్నారని, నిబంధనలకు అనుగుణంగా ఎవరూ వడ్డీ వ్యాపారాలు చేసినా కేసులు తప్పవని బోథ్ ఎస్సై ప్రవీణ్ తెలి పారు. మండల కేంద్రానికి చెందిన రాయిపల్లి రమాకాంత్ ఎర్నాల ఉమేష్, సాయినగర్ కాలనీకి చెందిన వ్యక్తి కాగా, జాదవ్ కిషోర్, సామల గంగారం, ధనుర్ బీ గ్రామానికి చెందినవాడు కాగా ఈయ నతో పాటు ఎస్.భీమన్న నడిపి గంగయ్యలు ఈ విధమైన వడ్డీ వ్యాపారాన్ని చేస్తున్నారన్నారు. ఈ విధమైన వడ్డీ వ్యాపారం చేయ డం చట్టరీత్యా నేరం అయినందున వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశామని ఎస్ఐ వివరించారు.

నిరుపేద బాలిక వివాహానికి సాయం

ఉట్నూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ఆరేళ్ల క్రితం నాన్న జాదవ్ గణేష్ చనిపోవడంతో తల్లి శారదాబాయి పిల్లలను పెంచడంతోపాటు విద్యాబుద్ధులు నేర్పించడానికి ఎంతో కష్టపడింది. కూలి నాలి చేసి పిల్లలను పోషించిన ఆ తల్లి కూతురుకు మాత్రం కష్టపడి చేయించింది. పెళ్లి సమయం రావడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న శారదాబాయికి ఉట్నూర్‌కు చెందిన టీచర్ శ్రీనివాస్ సామాజిక సేవలు చేస్తున్న విధంగానే బాలిక వివాహం కోసం 20 వేల ఆర్థిక సహాయం చేశారు. గురువారం ఉట్నూర్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా బాలిక వివాహం కోసం రూ.20 వేలు అందించి తన సామాజిక సేవ చాటుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు శ్రీనివాస్‌ను ప్రశంసించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ అమృత్యులాల్, వ్యవసాయ అధికారి రమేష్ పాల్గొన్నారు.

అటల్ బిహారీ వాజపేయి జీవితం భావితరాలకు స్ఫూర్తి



వాజపేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధాని స్వర్గీయ అటల్‌బిహారీ వాజపేయి జీవితం, ఆయన ప్రసంగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారు. అటల్ జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంనాథ్‌ను పార్టీ సన్మానించింది. బీజేవైఎం అధ్యక్షుడు ఒడిసెల అర్జున్, పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్, నాయకులు పొన్నం నారాయణగౌడ్, తోట సత్యనారాయణ, రచ్చ మల్లేష్, కొండయ్య, అలివేలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం కావాలని

పొట్టపెల్లి(కే) రైతుల రాస్తారోకో



ధర్నా చేస్తున్న రైతులను సముదాయిస్తున్న ఎస్సై రహమాన్ మాలిక్

లక్ష్మణచాంద, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : తమ గ్రామానికి కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామ రైతులు మండల రహదారిపై గురువారం ధర్నా నిర్వహించి రాస్తారోకో చేశారు. దీని వలన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వ గోదాముల నిర్మాణం కోసం గ్రామస్థులు భూమి ఇచ్చారని అయినా కొనుగోలు కేంద్రం మంజూరు చేయకపోవటం విడ్డూరమని అసహనం వ్యక్తం చేశారు. అధికారులకు వ్యతిరేకంగా నినదించారు. వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై రహమాన్ మాలిక్ ధర్నా చేస్తున్న ప్రాంతానికి వచ్చి నచ్చజెప్పారు. ఎంతకీ రైతులు వినకపోవటంతో తహసీల్దార్ జానకితో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. సాయంత్రం లోగా ధాన్యం కొనుగోలు ఉప కేంద్రం (సబ్‌సెంటర్) మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు శాంతించి ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో పొట్టపెల్లి గ్రామ రైతులు, యువకులు పాల్గొన్నారు.

జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తానూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన తానూర్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే రామరావుపాటిల్, భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావుపాటిల్‌లు జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరావుపాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన జొన్న పంటకు క్వింటాలుకు రూ. 3371 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. ఎకరానికి 14క్వింటాళ్ల చొప్పున ప్రాథమిక వ్యవసాయ సంఘం, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్ గంగాచరణ్, తహసీల్దార్ లింగమూర్తి, పీఏసీఎస్ చైర్మన్ నారాయణ్ రావుపాటిల్, వైస్ చైర్మన్ నాగనాథ్, డైరెక్టర్లు పుండ్లీక్, గోవింద్‌రావు పాటిల్, నాయకులు చిన్నారెడ్డి, లక్ష్మారెడ్డి, శివాజీ పటేల్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులున్నారు.

ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ



హిందూవాహిని ఆధ్వర్యంలో మృతులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై గురువారం పట్టణంలోని హిందూ వాహిని ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని వివేకానంద చౌక్‌నుంచి గాంధీచౌక్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గాంధీచౌక్ వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా ధర్మజాగరణ బాధ్యులు రాజేష్‌సింగ్ మాట్లాడుతూ... హిందువులను లక్ష్యంగా చేసుకొని జరిపిన ఉగ్రదాడి చేసిన ఉగ్రవాదులను ఈ దేశంలో ఉండి వారికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న వారిని కఠినంగా శిక్షనించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ హిందూ సమాజం ఇప్పటికైనా హిందువులు ఏకం కాకపోతే ఇలాంటి సంఘటనలు జరిగితే దేశం విచ్ఛిన్నం అయ్యే సూచనలు బాగా ఉంటాయి. ప్రతి ఒక్క హిందువులు ఐకమత్యంగా ఉంటూ దేశాన్ని, ధర్మాన్ని కాపాడుకోవాలని హిందూవాహిని శాఖ తరుపున పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూవాహిని పట్టణ అధ్యక్షులు మంద పవన్, సహ సంయోజక్ ముఖేష్, ఆకాష్, మనోజ్, మహేష్, బద్రి, సాయి దేశ్ పాండే, హిందూవాహిని నగర కార్యకర్తలు, హిందూ సంఘాలు, వ్యాపారులు, హిందూసమాజం పాల్గొనడం జరిగింది.

బీజేపీ ఆధ్వర్యంలో..

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ బుధవారం రాత్రి నిర్మల్‌లోని శివాజీ చౌక్‌లో బీజేపీ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించింది. మరణించిన మృతులకు నివాళులర్పించారు. పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య దాడిని ఖండించారు. ఆయన మాట్లాడుతూ... హిందువులపై పాశవికంగా ఉగ్ర దాడి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. అమాయకులైన పర్యాటకులను పొట్టనపెట్టుకున్నారని, బాధిత కుటుంబాలకు బీజేపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మృతుల ఆత్మకు శాంతి కలుగాలని ప్రార్థించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయకులు కమల్ నయన్, అలివేలు, ఆడెపు సుధాకర్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న బీజేపీ

ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకూ దేశ పౌరులంతా కంకణబద్ధులై పోరాడాలి

ఖానాపూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ఉగ్రవాదాన్ని తుద ముట్టించే వరకు దేశ పౌరులంతా కంకణబద్ధులై పోరాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ బుధవారం రాత్రి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఘటనలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. పార్టీలకు అతీతంగా సాగిన ఈ శాంతి ర్యాలీకి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యం, అంకం రాజేందర్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజం సురేష్, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్యామ్ సహా పలువురు ప్రముఖులు పార్టీలకు అతీతంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... పాకిస్తాన్ అనుసరిస్తున్న ఉగ్రవాద అనుకూల కార్యకలాపాలపై మండిపడ్డారు. ఖచ్చితంగా పాకిస్తాన్‌కి భారత ప్రభుత్వం బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రపంచ దేశాలన్నీ భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. ప్రపంచానికి పెనుముప్పుగా మారిన ఉగ్రవాదాన్ని అంతమొందించిన నాడే పహల్గాం మృతులకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. అనంతరం పాకిస్తాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నాయకులతో పాటు హిందూ అనుబంధ సంఘాలు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో పహల్గాం మృతులకు నివాళులర్పిస్తున్న నాయకులు

'ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి'

భైంసా, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జమ్ముకశ్మీర్ రాష్ట్రంలోని పహాల్గాంలో నరమేదానికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి డా. కిరణ్ కోమ్రేవార్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మరోమారు ఎక్కడ కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు గాను చర్యలు తీసుకోవాలన్నారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను తగు రీతిలో ఆదుకోవాలన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణం బాగులవాడకు చెందిన మాజీ కౌన్సిలర్ మెంగా పోశెట్టి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.నియోజకవర్గ ఇన్‌చార్జి కే. రాంకిషన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము సమక్షంలో పోశెట్టి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనను కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు.

నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

ఖానాపూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కేలా చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి గోవింద్ అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని దిలావర్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సునీత, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, తదితరులున్నారు.

నిర్మాణాల పరిశీలన

కుబీర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంతర్ని గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురువారం ఎంపీడీవో నవనీత్‌కుమార్, ఎంపీవో మోహన్‌సింగ్ పరిశీలించారు. ఇండ్లు నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలన్నారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులను

అభినందించిన నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కే.శ్రీహరిరావు అన్నారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఆల్ఫోర్స్ కళాశాల విద్యార్థులు తహ్రీమ్, జోహా మహవిష్, సమ ఫిర్దోస్ బైపీసీలో ర్యాంకులు సాధించారు. ఎస్ఆర్ కళాశాల విద్యార్థిని శ్రీహర్ష 438 మార్కులు సాధించగా ఎంపీసీలో లక్ష్మీ ప్రసన్న 467 మార్కులతో రాష్ట్ర ర్యాంకు పొందడం హర్షించారు.

వడదెబ్బతో మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకేంద్రంలో ఇటీవల వడదెబ్బతో మృతి చెందిన కుటుంబాలను గురువారం డీసీసీ అధ్యక్షుడు కే. శ్రీహరిరావు పరామర్శించారు. కురన్నపేటకు చెందిన నిగులపు శంకర్, రాజు వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న శ్రీహరి రావు వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం ప్రకటించారు. ఒక్కొక్క కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాందేడపు చిన్ను, నల్లూరి పోశెట్టి, అడపా పోశెట్టి, కుంట వేణుగోపాల్, తదితరులు ఆయన వెంట పాల్గొన్నారు.

లక్ష్మణచాంద మండలంలో పర్యటన

లక్ష్మణచాంద, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు గురువారం మండలంలో పర్యటించారు. మల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాపట్ల ఆశన్న కోడలు బాపట్ల హేమశ్రీ ప్రసూతి కోసం ఆసుపత్రికి వెళ్లి బాబుకు జన్మనిచ్చిన అనంతరం గుండెపోటు వచ్చి అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపం తెలిపారు. లక్ష్మణచాందలో అష్టభుజ వేణుగోపాల స్వామి ఆలయ పూజారి రమేష్‌శర్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఈటెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓడ్నాల రాజేశ్వర్, లక్ష్మణచాంద మాజీ సర్పంచ్ అట్ల రామ్‌రెడ్డి, నాయకులు గాజుల రవి కుమార్, సిరాజుద్దీన్, గురాల లింగారెడ్డి, చింతకింది శేఖర్‌రెడ్డి, బిట్లింగ్ రజినీకాంత్, ముత్యం, రాజు, తదితరులు ఉన్నారు.

సారంగాపూర్ మండలంలో..

సారంగాపూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గల యాక్‌ర్‌పల్లి గ్రామానికి చెందిన నిమ్మల రాజు అనే వ్యక్తి ఇటీవలే అనారోగ్యంతో దుబాయిలో మృతి చెందిన బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడిశ్రీహరిరావు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని హామి ఇచ్చారు. అలాగే ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీపీ శాంతబాయి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దశరథ్ రాజజేశ్వర్, నాయకులు సత్యపాల్‌రెడ్డి, ముత్యంరెడ్డి, మధుకర్‌రెడ్డి, భూమారెడ్డి, రవీందర్ రెడ్డి, సుమన్, కొట్టే శేఖర్, గాజుల రవికుమార్‌లున్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్టవచ్చు

కడెం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని ఖానాపూర్ సీఐ అజయ్ అన్నారు. గురువారం కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ కెమెరాల అవగాహన పట్ల అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.



ర్యాంకు సాధించిన విద్యార్థులతో నరేందర్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని రెట్టింపు చేసిన ఇంటర్ ఫలితాలు

● ఆల్ఫోర్స్ సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఆల్ఫోర్స్ కళాశాల విద్యార్థులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉత్తమ రాష్ట్ర, జిల్లా ర్యాంకులు సాధించి ఖ్యాతిని రెట్టింపు చేశారని ఆ సంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్‌లో అగ్రస్థాయిలో నిలవడం చారిత్రక విజయమన్నారు. ఫలితాల సాధనలో అధ్యాపకుల కృషి ఎంతగానో ఉందని ప్రశంసించారు. తల్లిదండ్రులు అందించిన సహకారం అమూల్యమైందన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఎస్. కృష్ణవేణి 468, జ్యోషి ప్రసూన 468, బోనాల చరణ్ 467, కీర్తిశ్రీ 468, అఖిల్ 467, కార్తికేయన్ 467, వి.అఖిల్ 467, సాయి ఐశ్వర్య 467, ఎస్. వంశిక 466, సాయి ప్రణవ్ 466, ఎస్. శ్రీహిత 466, కార్తీక 465, త్రిపుర 465, తన్మయి 465, శివాని 465, వైశాలి 465, జోహా అలీన 465, సుచరణ్ 465 మార్కులతో ఉత్తమ రాష్ట్ర ర్యాంకు సాధించారన్నారు. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను ఫిర్దోస్, జోహా మహవిష్, తహరిన్ 438 మార్కులు సాధించారని తెలిపారు. మోహవిష్ నీరా, బిందు 437, స్ఫూర్తి, రాగసిద్ధిక, మజీద్ ఖాన్ 436, మోహరీన్, హారిక 435 మార్కులు సాధించారన్నారు. ఎంపీసీ రెండో సంవత్సరంలో 1000 మార్కులకు జాదవ్ నవ్య 993, ఎస్సీ భావన 991 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో ఎస్. కావాల్ ప్రీతి కౌర్ 995, సుమయ్య ఖానం 994, దీప్తి షైనీ 991 మార్కులు సాధించారన్నారు. ర్యాంకు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని కళాశాలకు, జిల్లాకు వన్నె తేవాలని ఆకాంక్షించారు.



ర్యాంకు సాధించిన విద్యార్థులు

ఆంధ్రజ్యోతి లక్కీడ్రా విజేతలకు బహుమతుల అందజేత

నిజామాబాద్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): అక్షరమే ఆయుధంగా దమ్మున్న కథనాలతో ప్రజల పక్షాన నిలుస్తున్న 'ఆంధ్రజ్యోతి' 22వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు పట్టం కట్టింది. ఆంధ్రజ్యోతి 22వ వార్షికోత్సవం సందర్భంగా మార్చి 24వ తేదీన నిర్వహించిన 'కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా'లో నిజామాబాద్ యూనిట్ పరిధిలో విజేతలుగా నిలిచినవారు గురువారం సాయంత్రం నిజామాబాద్ యూనిట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందుకున్నారు. ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ నల్ల తిరుపతిరెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్, బ్యూరో ఇన్‌చార్జి సంపత్‌రావు, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ మార్క భాస్కర్, అకౌంటెంట్ శేఖర్ విజేతలకు బహుమతులు అందజేశారు. లక్కీడ్రా నిర్వహణలో భాగంగా గతేడాది నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు 4నెలల పాటు కూపన్లను ప్రచురించి వాటిని పాఠకుల ద్వారా స్వీకరించి.. గత మార్చి 24న నిజామాబాద్ అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ రామోజీరావు, డిచ్‌పల్లి ఎస్సై యండి షరీఫ్ చేతుల మీదుగా డ్రా తీశారు. అతిథులు నిజామాబాద్‌యూనిట్ (నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలు) పరిధిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలతోపాటు 100 మంది కన్సోలేషన్ విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో మొదటి బహుమతి విజేతగా నిలిచిన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన తిరునగిరి వెంకట రమణకు గురువారం 100సీసీ బైక్‌ను అందజేశారు. అలాగే ద్వితీయ బహుమతి విజేత కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలకేంద్రానికి చెందిన నందాల రాంచందర్‌కు 185లీటర్ల రిఫ్రిజిరేటర్‌ను అందజేయగా, మూడవ విజేతగా నిలిచిన ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రానికి చెందిన రహీమున్నీసాకు 32 ఇంచుల టీవీని అందజేశారు. విజేతలు మాట్లాడుతూ.. పాఠకులుగా ఉన్న తాము ప్రతీరోజు ఆంధ్రజ్యోతి దినపత్రిక చదవడంతోనే తమ దినచర్య మొదలవుతుందని పేర్కొన్నారు. పాఠకుల కోసం 'ఆంధ్రజ్యోతి' ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు.



ప్రథమ విజేత తిరునగిరి వెంకట రమణకు బైకును అందజేస్తున్న ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ నల్ల తిరుపతిరెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్, బ్యూరో సంపత్‌రావు, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ మార్క భాస్కర్


రెండవ బహుమతి రిఫ్రిజిరేటర్‌ను అందుకుంటున్న రాంచందర్


మూడవ బహుమతి టీవీని అందుకుంటున్న రహీమున్నీసా


కన్సోలేషన్ బహుమతిని అందుకుంటున్న విజేత

వైభవంగా ఓంకారేశ్వర ఆలయ వార్షికోత్సవ వేడుకలు


ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు


ఆలయ యగశాలలో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

ఖానాపూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తర్లపాడ్ గ్రామంలో గల శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ అర్చకులు మామిడిపల్లి హరీష్ చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గం టలకు సుప్రభాత సేవ, వేద పారాయణం, స్వామివారికి పంచామృత అభిషేకం, 8 గంటలకు కుంభాభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవ చనం, కంకణధారణ, అఖండ దీప ప్రజ్వలన, అంకురారోపణం, సర్వతో భద్ర మండలి ఆ వాహన, మధ్యాహ్నం అన్న పూజ, పూర్ణాహుతి, తీర్థ ప్రసాదం, ఆశీర్వచనం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆ లయ ప్రాంగణంలో భక్తులకు ఘనంగా అన్నదానాన్ని ఏర్పాటు చేశా రు. ఈ వేడుకలకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇక్కట్లు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ వార్షి కోత్సవ వేడుకలను పురస్కరిం చుకొని ఆలయంలో బీఆర్ఎస్ ఖానా పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ సహా పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మత్స్య సంపద పెరగాలని గ్రామదేవతలకు జలాభిషేకం

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని, చెరువు కుంటాలు నిండాలని కాంక్షిస్తూ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆదిలాబాద్‌లో నీళ్లపోత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని చించార్వాడ నర్సింహస్వామి ఆలయం నుంచి నీళ్ల పోత కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోచమ్మ ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించి వర్షాలు సమృద్ధిగా పడాలని పూజలు చేశారు. మత్స్య సంపద పెరగాలని గ్రామ దేవతలకు జలాభిషేకం చేశామన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు భోజన్న, కొమురయ్య, గుడిపల్లి నగేష్, సునీల్, అరుణ్, సంజయ్ పాల్గొన్నారు.

స్తంభం బిగించారు.. బల్బులు మరిచారు!

బోథ్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ప్రాంతంలో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి ఆ తర్వాత స్తంభానికి విద్యుత్ అమర్చలేదు. దీంతో బల్బులు లేక ఆ ప్రాంతమంతా అంధకారంగా మారింది. అధికారులు విద్యుత్ స్తంభానికి బల్బులు బిగించాలని కోరుతున్నారు.


బోథ్ మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన స్తంభానికి బల్బులు లేకుండా కనిపిస్తున్న దృశ్యం

బస్సు షెల్టర్‌పై పెరిగిన చెట్టు

ఉట్నూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కవితకు కాదేది అనర్హం అన్నట్లుగా, చెట్టు పెరగడానికి కాదేది స్థలం అన్నట్టు పెరిగింది. ఈ చెట్టు. ఉట్నూర్ మండలంలోని పెరకగూడెం వద్ద రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్ షెల్టర్ ప్రయాణికులకు ఏ మాత్రం ఉపయోగంలోకి రాకపోయినా చెట్టు పెరగడానికి మాత్రం అనువైందని ప్రజలు అంటున్నారు. లక్షల రూపాయలతో నిర్మించిన బస్సు షెల్టర్‌ను వినియోగంలోకి తేవడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు విఫలం అయ్యారని ఫలితంగా పిట్టగూడెం, మత్తడి గూడ, టక్కుగూడ, పెర్క గూడ ప్రయాణికులు రోడ్డుపైనే నిలబడి బస్సుల కోసం వేచిచూస్తు న్నారన్నారు. ఇప్పటికైనా బస్సు షెల్టర్ లోపలి నుంచి పెరిగిన చెట్టును తొలగించి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


పెర్కగూడ వద్ద బస్సు షెల్టర్‌పై పెరిగిన చెట్టు

పోలీసు జాగిలానికి అంత్యక్రియలు


సెల్యూట్ చేస్తున్న ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): 2013 బ్యాచ్‌కు సంబంధించిన పోలీసు జాగి లం తార ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు పేలుడు పదార్థాలు కనుగొనడంలో విశేష సేవలు అందించింది. అలాంటి తార గురువారం అనారోగ్యంతో చనిపోయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంత్యక్రియల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని తారకు శాలువా, పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. తార అందించిన సేవలకు జిల్లా ఎస్పీ సెల్యూట్ చేస్తూ తన సేవలకు సరైన గౌరవం అందించారు.

ఉగ్రమూకల దాడిని నిరసిస్తూ కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న అర్జుమన్ అలీ

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో యాత్రికులపై ఉగ్రదాడిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించింది. గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలీ ఆధ్వర్యంలో దాడిలో మృతి చెందిన వారిని నివాళులర్పిస్తూ ట్యాంక్ బండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. మృతులకు సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిన్ను, సత్యనారాయణ, అజహర్, ఇమ్రాన్ ఉల్లా, జునైద్, మతీన్, తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ కోత.. రైతుకు గోస!

బేల, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏకోరి గ్రామంలో రబీ సీజన్‌లో సాగుచేస్తున్న మక్క పంటకి నీరు అందక పంట ఎండిపోతుంది. బావి నీరు అందించాలి అనుకున్న రైతుకు కరెంట్ కష్టాలు డీటీసీఓ ఎదురయ్యాయి. ఇష్టానుసారంగా గంటల తరబడి కరెంట్ కోతలు విధిస్తున్నారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులుగా కరెంట్ లేకపోవడంతో తీవ్ర ఎండలకు నీరు అందక పంట ఎండి పోయింది. సంబంధిత విద్యుత్ అధికారులకు సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవడం లేదని బాధిత రైతు వాపోతున్నారు. దీంతో నష్టం వాటిలుతుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ఎండిపోయిన మక్క పంట

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

ఉట్నూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు తమ సమ స్యల పరిష్కారం కోసం వారం వారం కార్యాలయం చుట్టూ తిరగకుండా ఉండడానికి నేరుగా ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం చేపట్టిందని ఉట్నూర్ మండల ప్రత్యేక అధికారి, ప్రజావాణి ప్రీ సేడింగ్ ఆఫీసర్ సుధాకర్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం జిల్లా గిరిజన సంక్షేమ అధికారులు కృషి చేస్తున్నార న్నారు. ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన రైతుబంధు, గృహలక్ష్మి, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ అంశాలను పరిష్కరించడం జరిగిందని తెలి పారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయా ల్సిన అవ సరం ఉందని దరఖాస్తులు చేసుకున్న వారికి ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసి కొత్త కార్డులు ఇవ్వడానికి ప్రణాళిక చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంప్రసాద్, శ్యాంసుందర్ రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ అధికారి రమేష్, ఏటీడీఓ క్రాంతి కుమార్, డీటీ ఇన్ఫోర్స్మెంట్ ప్రేమ్ నివాస్ పాల్గొన్నారు.

దుర్గాపూర్‌లో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

ఉట్నూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండలంలోని దుర్గాపూర్ గ్రామంలో మంచినీటి ట్యాంకుకు నీరు అందించే బోరు బావి చెడిపోవడంతో రెండు రోజులుగా దుర్గాపూర్ గిరిజనులు మంచినీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏ పనులు చేయడానికి కూడా నిధులు లేకపోవడంతో మరమ్మతులు చేయ లేకపోతున్నామని పంచాయతీ అధికారులు చేతులెత్తేశారు. దీంతో మాజీ సర్పంచ్ యశోద బాయి తన సొంత ఖర్చులతో పంచాయతీ నీటి ట్యాంకర్ ద్వారా దుర్గాపూర్ గిరిజనులకు మంచి నీరు సరఫరా చేస్తున్నారు. ఉన్నతాధికారులు బోరు బావుల మరమ్మతుల కోసం పంచాయతీలకు నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.


ట్యాంకర్ ద్వారా నీరు అందుకుంటున్న గిరిజనులు

రహదారి వెంట.. మురుగు నీటి తంటా!


ప్రమాదకరంగా మారిన రహదారి

కుబీర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని వివేకానంద స్వామి చౌరస్తా నుంచి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తోంది. వాహనాల రాకపోకలతో గుంతలు ఏర్పడి మురుగు నీరు నిలుస్తోంది. ఈ రహదారి గుండా ఎంపీడీవో, ఉపాధిహామి, ఐకేపీ, విద్యావనరుల కేంద్రం, వ్యవసాయశాఖ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథతో పాటు ఆయా శాఖల అధికారులు మండల పరిషత్‌తో పాటు ఆయా కార్యాలయానికి రాకపోకలు చేస్తుంటారు. అయిన ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదని ఆ రహదారి గుండా వెళ్లే కస్రా, సొనారి, మాలేగాం, నిగ్వా, కుప్టి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురికి నీటిని రహదారి వైపు మళ్లించిన కాంప్లెక్స్ యజమానిపై చర్యలు తీసుకొని ప్రమాదాలు జరుగకుండా రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

మురుగు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు

కుబీర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పోలీస్‌స్టేషన్ వెళ్లే ప్రధాన రహదారిలో గల మురికి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకుపోయాయి. దీంతో మురుగు ముందుకు పారడం లేదు. మురుగు ఒకే చోట నిల్వ ఉండడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. దీంతో పాటు ఈగలు, దోమల బెడద పెరిగిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే తాము రోగాల బారిన పడతామని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాలువలోని వ్యర్థాలు తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.


మురికి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు

ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

డిచ్‌పల్లి,ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి):మండలంలోని కమలపూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం సాయంత్రం అడిషనల్ కలెక్టర్ అంకిత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిచ్‌పల్లి మండలంలోనే కమలపూర్ గ్రామాన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నోడల్ గ్రామంగా ఎంపిక చేసిన కారణంగా ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసుకోవాలని ఒకేసారి 30ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇళ్లనిర్మాణ పనులను నాణ్యతతో చేసుకోవాలని బిల్లుల విషయంలో ఆందోళన అవసరము లేదని అదనపు కలెక్టర్ గ్రామస్థులకు సూచించారు. గ్రామంలో జరుగుతున్న ఇళ్లనిర్మాణ పనులను మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్ అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో నివేదిత, కాంగ్రెస్ ప్రతినిధులు పెద్దొళ్ల శ్రీను, రాజేందర్, సాయిబాబా, ఎర్రోళ్ల శ్రీను, నరేశ్, సుధాకర్, ఉన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు



విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న జోయాలుక్కాస్ ప్రతినిధి

ఎడపల్లి,ఏప్రిల్24(ఆంధ్రజ్యోతి):ఎడపల్లి మండల కేంద్రంలో గల శ్రీమాధవి హైస్కూల్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జోయాలుక్కాస్ నిజామాబాద్‌శాఖ వారి ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం జోయాలు క్కాస్ అసిస్టెంట్ మేనేజర్ కర్ణాకర్ మాట్లాడుతూ అక్షయ తృతీయ సందర్భంగా జోయాలుక్కాస్ నిజామాబాద్ శాఖ అధ్వర్యంలో జోయాలుక్కాస్ గోల్డెన్ ప్రోస్పెరిటీ ఆఫర్‌ను ప్రారంభించడం జరిగిందని, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు జోయాలుక్కాస్ వారి ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ సురేష్ గౌడ్,జిల్లాపరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు రజితా యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

సుభాష్‌నగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఈనెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని సభకు లక్షలాది మంది తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సభకు తరలిరావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది దిక్కుమాలిన పాలన అని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ స్వర్ణయుగమని, పదేళ్లపాటు అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి ఎన్నికల హామీలను మొత్తం పాతరేసిన కాంగ్రెస్ పదహారు నెలల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరన్నారు. ఈ సమావేశంలో జడ్పీ మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకుర్, సత్యప్రకాష్, దండు శేఖర్, రాజేశ్వర్ రెడ్డి, వెల్మల్ రాజన్న, మచ్చర్ల సాగర్, మస్త ప్రభాకర్, నరేందర్, ముత్యం, రజినీష్, పోల సుధాకర్, అభిలాష్, ఎజాజ్, తదితరులు పాల్గొన్నారు.

26న జిల్లా మహిళా హ్యాండ్‌బాల్ ఎంపికలు



హ్యాండ్‌బాల్ ఆడుతున్న దృశ్యం

సుభాష్‌నగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):సీనియర్ మహిళ హ్యాండ్ బాల్ ఎంపికలు ఈనెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గంగమోహన్ చక్రు, పింజ సురేందర్‌లు తెలిపారు. ఆలూర్ మండలం కల్లెడ జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈపోటీల్లో ప్రతిభను కన బర్చిన క్రీడాకారులు ఈనెల 28, 29, 30 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు.ఆసక్తి గల క్రీడా కారులు ఉదయం 8 గంటల వరకు పాఠశాల మైదానంలో కోశాధి కారి రాజేష్‌కు రిపోర్టు చేయాలన్నారు.మిగతా వివరాలకోసం 9642535535, 9440441757 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలి

సిరికొండ ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు కూలీ డబ్బులు చెల్లించాలని కోరుతూ గురువారం సిరికొండలో ఎంపీడీవో మనోహర్‌రెడ్డికి ఏఐపీకే ఎంఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.రమేష్ మాట్లాడుతూ నెలల తరబడి కూలీ డబ్బులను ఉపాధి హామీ కూలీలకు అందడం లేదని ఆయన గుర్తు చేశారు. రోజు కూలీ చేస్తేనే పొట్ట గడిచేదని ఆయన అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం కూలీలకు రావాలసిన బకాయి పడిన కూలీ డబ్బులను వెంటనే చెల్లించే ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిషోర్, సాయరెడ్డి,ఎస్.కిషోర్, ఎర్రన్న,ఎల్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పర్యవేక్షించిన కార్మిక సంఘ నాయకులు

నిజామాబాద్‌రూరల్:నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి క్షేత్రస్థాయి పనులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పెద్దివెంకట్‌రాములు పరిశీలించారు. కూలీల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 43 డిగ్రీలకు పైగా ఎండలు ఉన్నాయని కూలీలకు కనీసం నీటి సదుపాయం, నీడ సౌకర్యం లేదని, ప్రయాణ సౌకర్యం కూడా లేదని అన్నారు. పనిముట్లకు పదును పెట్టుకునే వెసులు బాటు ప్రభుత్వం అందించడం లేదని ఇకనైనా ప్రభుత్వం ఉపాధి కూలీ లకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి రెండు రోజుల జైలుశిక్ష

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):రాత్రి వ్యాపార సమయం దాటిన తర్వాత కూడా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిన మాలపల్లి గ్రాండ్ ప్లాజా హోటల్‌కు చెందిన మక్సూద్‌ఖాన్‌కు స్పెషల్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు. సమయం ముగిసిన తర్వాత హోటల్ నిర్వహిస్తున్న మక్సూద్‌ఖాన్‌ను కోర్టులో హాజరుపర్చగా జడ్జి శిక్ష విధించడంతో అతన్ని జైలుకు పంపించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా వ్యాపార సమయం తర్వాత షాపులు, హోటళ్లు, పాన్ షాపులు మరే ఇతర షాపులు తెరిచినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదు : రూరల్ ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు.గురువారం మండలంలోనివాడి, సీతాయిపేట్, మద్దుల్ తండా, ఒన్నాజిపేట్, కొటాల్‌పల్లి, నడిమితాండా గ్రామాల్లో జరిగినవివిధ అభివృద్ధి పనుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇటువంటి వారికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో నిరుపేదలకు సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. బీజేపీ రాష్ట్రాల్లో ఈ పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కాశ్మీర్‌లో జరిగిన పర్యాటకుల ఊచకోతకు బాధ్యత వహించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విడతల వారిగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సీతాయిపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు అర్హులైన వారందరికి ఇచ్చామని గుర్తు చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లలో స్థలాన్ని సైతం ప్రభుత్వమే కేటాయించి వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ఆపదలో ఉన్న వారందరికి వర్తింపజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రూ.500ల బోనస్, రైతుభరోసా, రైతుబీమా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, ధర్పల్లి సింగిల్‌విండో ఛైర్మన్ మల్లికార్జున్, అధికారి ప్రతినిధి చెలిమెల నర్సయ్య, మాజీ సర్పంచులు మిట్టపల్లి గంగారెడ్డి, బేల్దారి కృష్ణ, చెలిమెల శ్రీనివాస్, లొక్కిడి రాములు, గోలం దాసు, సురేందర్‌గౌడ్, సుభాస్, అర్గుల్ రాజేశ్వర్‌రెడ్డి, మిట్టపల్లి ప్రవీణ్‌రెడ్డి, ఆర్మూర్ రంజిత్, బొక్కల బాలయ్య, చెలిమెల రాములు, రమేష్‌గౌడ్, భగవంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌సెంటర్ : కొమురయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

సుభాష్‌నగర్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ విద్యార్థుల సమస్యల పరిష్కా రం కోసం జిల్లా కార్యాలయంలో హెల్ప్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాల యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. కాశ్మీర్‌లో టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం దీనికి ప్రతీ కారం తీర్చుకుంటుందన్నారు. భారతదేశ ప్రభుత్వానికి ప్రజలందరు మద్దతుగా ఉండాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు సైతం మద్దతివ్వాలన్నారు. ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మతం తెలుసుకుని టూరిస్టులను చంపా రని దీనితో మతపిచ్చి ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లింల కోసమేనని అన్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులన్నీ ప్రస్తుతం పదిమంది పెద్దల చేతుల్లోనే ఉన్నాయన్నారు. భూములను ఆక్రమించుకోవడం, డిస్పూట్‌ల్యాండ్‌లను వక్ఫ్‌కింద చేర్చడం పరిపాటిగా మారిందన్నారు. ప్రభుత్వం అందుకే వక్ఫ్ సవరణ చట్టం తెచ్చిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎవరి కుల మతాలకు వ్యతిరేకం కాదని, దేశ అభివృద్ధి కోసం మోదీ పాటుపడుతున్నారన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి మాట్లాడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి విదేశీ శక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. దేశంలో హిందువుల ప్రాణాలకు విలువలేదని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు దాడి ఘటనపై కనీసం స్పందించడం లేదన్నారు. చిన్నవాటికే స్పందించే సినీ నటులు, మిగతా ప్రముఖులు ప్రస్తుతం ఎటుపోయారని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దాడిలో మరణించిన వారికి ఆత్మశాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు కాశ్మీర్ టెర్రరిస్టుల దాడిలో చనిపోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు న్యాలం రాజు, శ్రవంతిరెడ్డి, అంబదాస్, అమంద విజయ్, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

టీయూలో పీజీ ఇంటిగ్రేటెడ్ రెగ్యులర్ పరీక్షలు ప్రారంభం

డిచ్‌పల్లి,ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్సిటీలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం పీజీ 5ఏళ్ల ఇంటిగ్రెటెడ్ కోర్సు ఏపీఈ, ఐఎంబీఏ, ఐపీసీహెచ్, 6,8,10వ రెగ్యులర్ థియరీ పరీక్షలు ప్రారంభ మయ్యాయి. కళాశాలలో జరిగిన పరీక్షలను వీసీయాదగిరిరావు, రిజిస్ట్రార్‌యాద గిరిలు ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంట చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ప్రవీణ్, పీఆర్వో పున్నయ్య, అడిషనల్ కంట్రోలర్ సంపత్ పాల్గొన్నారు.ఉదయం జరిగిన 8వ సెమిస్టర్ పరీక్షలకు 38 మంది విద్యార్థులకు గాను 38మంది హాజరుకాగా, మధ్యాహ్నం జరిగిన 10వ సెమిస్టర్ కు 15మంది విద్యార్థులకు పూర్తి స్థాయిలో హాజరయ్యారు.

కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మెకు మద్దతు

డిచ్‌పల్లి,ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ గుండె డప్పు కనకయ్య మద్దతు తెలిపారు ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ... అసిస్టెంట్ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం వెంటనే న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలన్నారు.అందరు సమిష్టిగా పోరాటం చేసుకొని విజయం సాధిస్తారని మానవ విలువలతో కూడిన ప్రాధాన్యతను సమాజంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అంటే ఉన్నతస్థానంలో దిశా నిర్దేశం యూనివర్సిటీ ఉపాధ్యాయుల గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

కాకతీయ ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఐవోటి సిస్టమ్స్ ప్రదర్శన



ప్రాజెక్టుతో కిట్స్ విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): నగర శివారులోని కాకతీయ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా స్మార్ట్ ఐవోటి డివైసెస్ పేరుతో హ్యాండ్ ఆన్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమం లో విద్యార్థులు వివిధ రోబో టిక్స్‌ను ప్రదర్శించారు. ఇంజనీరింగ్ కళాశాలలోని మొదటి, రెండవ, మూడవ, నాల్గవ సంవత్సరానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సెల్వకుమార్ రాజా, వైస్ ప్రిన్సిపల్ సాయరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ ప్రదర్శనల వల్ల విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం, పరిశోధనల పట్ల ఆసక్తి పెరుగుతుందని అందువల్లే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

అంగన్‌వాడిలకు మేనెల వేసవి సెలవులు ఇవ్వాలి



కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):అంగన్‌వాడి టీచర్లకు, హెల్పర్లకు మే నెల వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, ఐసీడీఎస్ కార్యాలయ సూపర్ వైజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఎండ తీవ్రత, వేడి గాలులను దృష్టిలో పెట్టుకొని అంగన్‌వాడి టీచర్లకు, హెల్పర్లకు, మినీ టీచర్లకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవగంగు, స్వర్ణ, మంగమ్మ, శివరాజమ్మ, రాజ్యలక్ష్మి, విజయ, గోదావరి, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

డిచ్‌పల్లి,ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిట్టపల్లి శివారులో గురువారం మధ్యాహ్నం డిచ్‌పల్లి గ్రామానికి చెందిన నాయికిడి రాజేందర్(40), నాయికిడి రవి(36) బైకు పైరాంపూర్ గ్రామానికి వెళ్లి తిరిగి డిచ్‌పల్లికి వెళ్తుండగా మిట్టపల్లి శివారులోని రోడ్డుమూల మలుపు వద్ద బైకు నడుపుతున్న రాజేందర్ అదుపు తప్పి పక్కకు పడిపోవడంతో రాజేందర్ రవికి బలమైన గాయలు అయ్యాయని ఎస్సై షరీఫ్ తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతు రాజేందర్ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. తీవ్ర గాయాలతో రవి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతుని చెల్లి లాస్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

అహల్యాబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి

● అహల్యాబాయి శతాబ్ది జయంతి ఉత్సవాలలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్‌అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):ఈదేశానికి ఎమర్జెన్సీ చీకటి పాలన విధించి నిర్బంధించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చరిత్ర కాకుండా అహల్యాబాయి, ఝాన్సీలక్ష్మీ బాయి, రాణిరుద్రమ, జిజియాబాయి లాంటి వీరవనితల చరిత్రను మహిళా సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం నగరం లోని ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఇందూరు శాఖ ఆధ్వర్యంలో అహల్యాబాయి హోల్కర్ త్రీ శతాబ్ది జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై హాట్ కామెంట్లు చేశారు. భారత దేశంలో మరాఠ మాల్వా రాజ్యానికి రాజ్య మాతగా హిందూ దేవాలయాల పునః నిర్మాణానికి, ఆధ్యాత్మిక సేవా రంగా లలో మహిళలను చైతన్యవం తులను చేయడంలో అహల్యాదేవి చేసిన సేవలు మరువలేనివన్నారు. 1780లో ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయాల పునరుద్ధరణ మరమ్మతులకు ఆమె కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీలు కొమురయ్య, అంజిరెడ్డి, డీఈవో అశోక్,తపస్ రాష్ట్ర అధ్యక్షు డు హన్మంత్‌రావు, ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఏబీవీపీ విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకులతో ఆల్ఫోర్స్ ఆధిపత్యం



విద్యార్థులతో ఆల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రస్థాయి ర్యాంకులతో ఇంటర్ ఫలితాలలో నిజామాబాద్ ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలు ఆధిపత్యాన్ని చాటినట్లు విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ముబారక్‌నగర్‌లోని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల కార్యాలయంలో ఇంటర్మీడియెట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలలో నిజామాబాద్ ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని విద్యార్థుల నిరంతర కృషితో రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ మార్కులతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఈ ఫలితాలు సాధించడంలో అధ్యాపకుల కృషి ఎంతో ఉందని తల్లిదండ్రులు రెండు సంవత్సరాల పాటు అందించిన సహకారం మరువలేనిదన్నారు.ఈసందర్భంగా ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన ఎం.యోగేష్ 467/470, కె.సోనాలిక 467/470, ప్రవళిక 467/470, అంజన ప్రియ 467/470, బి.శ్రీజన్ 466/470,నందిని 466/470,వర్షిని 466/470,విరేషిని 466/470 మార్కులు సాధించగా బైపీసీలో హిరణ్య 435/440,అశ్విని 429/440, నందిని 429/440,ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో తస్నీష్ 920/1000, మహ్మద్ అనాస్ 894/1000 మార్కులు సాధించారు. వీరితో పాటు 31 మంది విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 460కి పైగా మార్కులు సాధించగా బైపీసీలో 7 గురు 425కు పైగా మార్కులు సాధిం చగా వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సి పాళ్లు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏసీపీని పరామర్శించిన ఉర్దూ అకాడమీ చైర్మన్



ఏసీపీని పరామర్శిస్తున్న తాహెర్‌బిన్ హందాన్, తదితరులు

నిజామాబాద్‌అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డిని గురువారం రాష్ట్ర ఉర్దూ అకాడమి ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ పరామర్శించారు. ఇటీవల ఏసీపీ తల్లి మృతి చెందడంతో ఆయనను నిర్మల్‌లోని స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఆయన తల్లి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు విజయ్‌పాల్‌రెడ్డి, గంగారెడ్డి, సంతోష్, తదితరులు ఉన్నారు.

టెర్రరిస్టు దాడి మృతులకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయాలి

● జడ్పీ మాజీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

సుభాష్‌నగర్,ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): కాశ్మీర్‌లో టెర్రరిస్టుల దాడిలో మృతి చెందిన టూరిస్టులకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయాలని జడ్పీ మాజీ ఛైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టెర్రరిస్టుల దాడి హేయమైన చర్య అని, అమాయకులైన టూరిస్టులను చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం టెర్రరిస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దాడిలో తీవ్రంగా గాయపడ్డవారికి 10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, స్వల్ప గాయాలైన వారికి 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎక్సైజ్ శాఖలో బదిలీలను చేపట్టండి

సుభాష్‌నగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ శాఖలో బదిలీలను చేపట్టాలని ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్ల సంఘం రాష్ట్ర ఛైర్మన్, జిల్లా అధ్యక్షుడు రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్‌శాఖలో గత 8సంవత్సరాల నుంచి బదిలీలు జరగలేదని, ఒకేచోట 8ఏళ్లుగా ఉండడంతో పనులలో వేగం తగ్గిందని వేగం పెంచేందుకు బదిలీలను చేపట్టాలని కోరారు. ఇప్పటికే ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును పలుమార్లు కలిసి వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. వేసవి సెలవుల్లోనే బదిలీలు చేపడితే పిల్లల చదువుకు ఇబ్బంది ఉండదని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో బదిలీలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి ఆదాయం వచ్చే ఎక్సైజ్‌శాఖలో గత ఎనిమిదేళ్ల నుంచి బదిలీలు జరగలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4100 మంది ఉద్యోగులు ఇబ్బందులు పడుతుందన్నారని అన్నారు. ఎనిమిదేళ్లుగా కొందరు ఉద్యోగులు మారుమూల ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బదిలీల జీవోను జారీచేయాలని అన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

డిచ్‌పల్లి,ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి):మండలంలోని మిట్టపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం మాజీఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 6గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అందుకే తాము బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నా మని నాయకులు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో గొప్ప వెంకన్న, వినోద్ గౌడ్, సత్యనారాయణలోక, భూషన్నొళ్ల గంగాధర్‌లు పార్టీలో చేరి నట్లు మాజీ ఎంపీటీసీ బీఆర్ఎస్ సీనియర్‌నాయకుడు నర్సయ్య,లక్ష్మీనర్సయ్యలు తెలిపారు.




చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.150	రూ.270	రూ. 300
వెన్‌కాబ్(కిలో)	రూ.160	రూ.280	రూ. 310



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.97800	రూ.90,280	రూ.1030

సినిమా గైడ్ నిజామాబాద్



పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : సారంగపాణి జాతకం (10.40, 1.30, 4.20, 7.10, 10.10)
స్క్రీన్-2 : శివ శంభో (11.10)
: నీజా-2 (3డి ఇంగ్లీష్) (1.40, 4.40, 7.40)
: జింఖాన (10.40)
స్క్రీన్-3 : జింఖాన (11.25, 7.25)
: శౌర్యపరం (2.20)
: అంటిల్ డౌన్ (ఇంగ్లీష్) (5.00, 10.20)
స్క్రీన్-4 : ఏఎల్‌సీసీ (11.25)
: అర్జున్ సఫ్‌ఆఫ్ వైజయంతి (2.00)
: ది చూసెన్ లాస్ట్ సుప్పర్ (ఇంగ్లీష్) (5.00)
: సోదర (7.35)
: సూర్యపేట జంక్షన్ (10.25)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : జింఖాన (11.00, 4.40, 7.40, 10.30)
: అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (1.40)
స్క్రీన్-2 : సారంగపాణి జాతకం (10.40, 1.30, 4.30, 7.30, 10.30)
స్క్రీన్-3 : శౌర్యపరం (11.00)
: సూర్యపేట జంక్షన్ (4.40, 10.20)
: అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (7.30)

లలితామహల్ : సారంగపాణి జాతకం (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : జింఖాన (11.15, 6.15)
: అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (2.15, 9.15)
నటరాజ్ : సూర్యపేట్ జంక్షన్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఓదెల-2 (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్